క్లుప్తంగా

నవోదయకు రెడ్డిభరత్ ఎంపిక



మదనపల్లె సిటీ: నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి స్థానిక నీరుగట్టువారిపల్లెకు చెందిన శ్రీనివాసులు కుమారుడు రెడ్డిభరత్ ఎంపికయ్యాడు. స్థానిక సొసైటీకాలనీలోని మల్లికార్జున సైనిక్, నవోదయ కోచింగ సెంటర్‌లో శిక్షణ పొందారు. సోమవారం రెడ్డిభరత్‌ను కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మల్లికార్జున, ఉపాధ్యాయులు అభినందించారు.

రేపు తపాలా ఉద్యోగుల సమ్మె

పెద్దతిప్పసముద్రం: కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 4న జరిగే గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలని ఏఐజీడీఎస్‌యూ అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి, సెక్రటరీ శివప్రసాద్ సోమవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర పిలుపు మేరకు గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేపడుతున్నామన్నారు. ఎనిమిది గంటల పని, సీనియర్ జీడీఎస్‌లకు సర్వీసు ఆధారంగా అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, రూ.5 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌తో పాటు వైద్య సదుపాయాలు అందజేయాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ బాషాఖాన్

కేవీపల్లె : అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరికి ఓ గ్రామ వలంటీర్ అక్కడికే వెళ్లి పింఛన్ అందజేసి శభాష్ అనిపించుకున్నాడు. వివరాలిలావున్నాయి. మండలంలోని తిమ్మాపురం పంచాయతీ చిన్నకమ్మపల్లెకు చెందిన కె. నరసింహులునాయుడు, కె. భూదేవి అనారోగ్యంతో వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. కొన్ని రోజులుగా అక్కడే ఉన్నారు. గ్రామ వలంటీర్ పి. బాషాఖాన్ అక్కడికి వెళ్లి ఇద్దరి వద్ద బయోమెట్రిక్ తీసుకుని పింఛన్ అందజేశాడు.

'జగనన్నకు చెబుదాం' సద్వినియోగం చేసుకోండి

కలకడ : మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జగనన్నకు చెబుదాం (పబ్లిక్ గ్రీవెన్స్‌సెల్) కార్యక్రమం జిల్లా కలెక్టర్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కె.బాటవారిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు హాజరు కావాలన్నారు. ప్రజలు తమ సమస్యలు తెలియజేయడం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మల్లయ్యకొండపై భక్తుల సందడి

తంబళ్లపల్లె: మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. గౌరమ్మ ఆలయంలో పూజారి శేఖర్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్‌రెడ్డి, ఈవో రమణల ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు పలువురు తలనీలాలు సమర్పించి స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి,కొండకిట్ట, సహదేవ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాయితీ బస్సు పాసులు

పెద్దతిప్పసముద్రం: మదనపల్లి ఆర్టీసీ వన్ డిపో పరిధిలోని అన్ని మండలాల దివ్యాంగులు రాయితీ బస్సు పాసుల కోసం దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజర్ ఎంవీ.రమణారెడ్డి సూచించారు. సోమవారం ఆయన మండలంలోని మల్లెల పంచాయతీలో పర్యటించి దివ్యాంగులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అర్హత కలిగిన దివ్యాంగులు సదరన్ క్యాంప్ ధ్రువీకరణ పత్రం , ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో పాటు రూ.100ల నగదును సమీపంలోని గ్రామ వలంటీర్ ద్వారా లేదా సమీపంలోని గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే మూడేళ్ల కాల పరిమితి గల బస్సు పాసులను తమ సిబ్బంది వచ్చి అందజేస్తారన్నారు. ఆయన వెంట కండక్టర్ కుందిలి శంకర్‌రెడ్డి ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కలికిరి: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ కె.రహీముల్లా సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం కలికిరిలో యువతకు స్థానిక క్రాస్‌రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు యువత రోడ్డు నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడలే ఆదర్శం





మహాత్ముడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, వాల్మీకిపురంలో గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

మదనపల్లె : జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలు అందరికీ ఆదర్శం. దేశ స్వాతంత్ర్యపోరాటంలో అహింసావాదాన్నే జాతినినాదంగా మలిచిన మహనీయులు గాంధీ అని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి కొనియాడారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం సబ్‌కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహాత్ముడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఆయన అడుగుజాడలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకాలన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టరేట్ డీఏఓ శేషయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు ఆర్.వి.శివారెడ్డి, ఎస్వీ.రమణ,ఈశ్వర్‌నాయక్, ముబీనా, రాజేష్, రహీం, సలీం తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతిబాలకృష్ణమూర్తి అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగురెడ్డెప్పరెడ్డి, శివపార్వతిదేవి, శ్రీదేవి, మాలతి, గంగయ్య, రమణ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.
- చారిత్రాత్మక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నిస్వార్థసేవలను స్మరించుకున్నారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ శైలజ, వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక జెడ్పీహైస్కూల్‌లో గాంధీజయంతి సందర్భంగా మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రాజగోపాల్, హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

పీలేరు : పీలేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అరవింద్‌బాబు, బలసా వేణుగోపాల్, మల్లికార్జునశెట్టి, శ్రీనివాసులుశెట్టి, సురేష్, వంశీ, బాలసుబ్రమణ్యం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

వాల్మీకిపురం: గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ, మాజీ ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అందరికి స్వీట్లు, కేకులు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని యువత గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత గాంధీమహాత్మునికే దక్కుతుందన్నారు. గాంధీజీకలలు కన్న స్వరాజాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, మండల పార్టీకన్వీనర్ నీళ్ల భాస్కర్, సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని సచివాలయల పరిధిలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని పలుచోట్ల గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా అందరికి స్వీట్లు పంచిపెట్టారు. పలువురు పాఠశాలల విద్యార్థులు దేశనాయకుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, సర్పంచ్ మెహర్‌తాజ్, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, మాజీ సర్పంచ్ జమీర్‌ఆలీఖాన్, పంచాయతీ ఈవో విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శులు మణికుమార్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు మహాత్మాగాంధీ

కలకడ : అందరికీ ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, సర్పంచ్‌లు జల్లా రాజగోపాల్‌రెడ్డి, ఫ్యారీజాన్, నల్లమ్మ, తదితరులు అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ .జయంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో, అన్ని సచివాలయ కేంద్రాలలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్ళుఅర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా గాంధీ జయంతి

కలికిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ ఆధ్వర్యంలో గాంధీ చిత్రం పటం ఏర్పాటు పూజలు నిర్వహించారు. ఆయన జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. మేడికుర్తి గ్రామ సచివాలయంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. గుట్టపాళెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూజలు నిర్వహించి, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి చేసి చూపారని కొనియాడారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు, కార్యదర్శి గోపి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో ..

నిమ్మనపల్లె: మండలంలోని గ్రామ సచివాలయాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాచవేటివారిపల్లెలో సర్పంచు సుబ్రమణ్యం , అగ్రహారంలో సర్పంచు ఉషారాణి, రెడ్డివారిపల్లె, బండ్లపైలో పంచాయతీ కార్యదర్శి మారెప్ప, నిమ్మనపల్లెలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి వేడుకలు జరుపుకున్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి నివాళులు అర్పించారు. గాంధీజీ మార్గం అనుసరణీమన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బజారువీధి నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఆర్యవైశ్య మహిళలు, పిల్లలు ర్యాలీగా వెళ్లారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అలాగే దిన్నిపల్లె సమీపంలో ఉన్న గెవితిమ్మరాయస్వామి ఆలయంలో పూజలు చేశారు. మదనపల్లెకి చెందిన ఆరోగ్యవనం ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరసింహులుగుప్తా, వాసవి సంఘం అధ్యక్షుడు అనంత్‌గుప్తా, అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కమిటీ అధ్యక్షులు గబ్బూరి జయకుమార్, శ్రీనివాస్‌శెట్టి, కోన విజయ్ కుమార్, మధుసూదన్, గబ్బూరి బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె: మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం కన్న కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి,వైస్ ఎంపీపీ కరీమ్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, ఏవో ఆనంద్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, ఆర్‌బికె చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొలకలచెరువులో..

మొలకలచెరువు: మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, స్థానిక పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, సచివాలయాల్లో గాంధీ చిత్రపటాలకు నివాళి అర్పించారు.

అభివృద్ధి పనులపై ఫోటో ప్రదర్శన

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట: మండలంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రారంభించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్లెబాట కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులపై చేపట్టిన అభివద్ధిని వివరిస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. అలాగే గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, మాజీ జెడ్పీటీసీ ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ భీమగాని నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు నివాళి

పెద్దతిప్పసముద్రం: మండలంలోని అన్ని సచివాలయాల్లో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మహమూద్, శివన్న, గణపతి రెడ్డి, అనిత,ట్రిప్ రమణ, కార్యం చంద్ర, గిరిధర్‌రెడ్డి,తమక శంకర, వెంకట్, బోర్ చంద్ర, సాదిక్, మహబూబ్‌బాషా తదితరులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు



పీలేరు: నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



రామసముద్రంలో గాంధీ చిత్రపటం ఊరేగింపు



తంబళ్లపల్లెలో..గాంధీజీ చిత్రపటానికి నివాళి



నిమ్మనపల్లె : అగ్రహారం సచివాలయంలో గాంధీజీ జయంతి









గుర్రంకొండ : గాంధీజీ చిత్రపటం వద్ద నివాళి , కలకడ: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు, కలికిరి : గుట్టపాళెం సచివాలయంలో నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, బి.కొత్తకోట: గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

తంబళ్లపల్లెలో కుప్పానికి మించిన అభివృద్ధి

- పక్కా ఆధారాలతోనే చంద్రబాబు అరెస్ట్
- కేసులతో ముదిరేడు ప్రాజెక్టును అడ్డుకున్నారు
- కోటావూరు, సూరపువారిపల్లె సభల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



సూరపువారిపల్లె సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట: రాష్ట్రంలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటే నాలుగున్నర ఏళ్లలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో అత్యధిక అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. సోమవారం బి.కొత్తకోట మండలంలోని ఐదు పంచాయతీల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కోటావూరు, సూరపు వారిపల్లెల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తంబళ్లపల్లె అభివద్ధిలో కుప్పం దరిదాపుల్లో కూడా ఉండదని అన్నారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చిన చంద్రబాబు, లోకేష్ తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. చంద్రబాబు అరెస్ట్‌లో ప్రభుత్వ పాత్ర లేదని స్పష్టం చేశారు. కేంద్ర సంస్థల విచారణ అనంతరం వారి సూచన మేరకే సీఐడీ చర్యలు తీసుకుందని చెప్పారు. నిజాయితీ పాలన అందించి ఉంటే ఈ అక్రమాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడినట్టు ఆరోపించారు. ఈ విషయంలో టీడీపీకి మాట్లాడే అర్హత లేదన్నారు. తప్పులు చేసే బుకాయించడం చంద్రబాబుకు కొత్తేమి కాదన్నారు. చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న నిరసనలకు జనం మద్దతు లేకపోవడంతో డబ్బులు ఇచ్చి జనాన్ని రప్పించుకుంటున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అయినప్పటికీ రాత్రికి రాత్రే రాజధాని వదులుకొని పారిపోయి వచ్చారన్నారు. తంబళ్లపల్లె కరువు ప్రజల కోసం రూ.700 కోట్లతో ముదివేడు రిజర్వాయర్ పనులు చెబితే ఓర్వలేక కోర్టులో కేసులు వేయించి పనులు అడ్డుకున్న ఘనత వీరిదేనని అన్నారు. రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలిగించే ప్రాజెక్టుపై కుట్రలు చేసి అడ్డుకోవడం ద్వారా తీవ్ర నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె ప్రజల కోసం ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రతి పల్లెకు తారు రోడ్డు వేసామని, సమస్యలు పరిష్కరించామ న్నారు. రూ.1200 కోట్లతో పుంగనూరు ఉపకాలువ విస్తరణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ పనులు అయ్యాక గండికోట నుంచి అదనంగా 12 టీఎంసీల కష్ణా జలాలను జిల్లాకు తరలించడం జరుగుతుందన్నారు.

గాంధీ అడుగుజాడల్లో సీఎం..

వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాంధీ అడుగుజాడల్లో నడుస్తున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. గాంధీ స్ఫూర్తితోనే సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చారన్నారు.

రూ.2.17 కోట్ల భవనాలు ప్రారంభం

రూ.2.17 కోట్లతో నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కోటావూరులో సచివాలయ, గోళ్లపల్లిలో సచివాలయం, తుమ్మనగుట్టలో వెల్నెస్ సెంటర్, బయ్యప్పగారిపల్లెలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, సూరపువారిపల్లెలో సచివాలయం రైతు భరోసా కేంద్రాల భవనాలను ప్రారంభించారు. తహసీల్దార్ రఫీక్ అహమ్మద్, ఎంపీడీఓ శంకరయ్య, డీఈ విజయమోహన్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, వైస్ ఎంపీపీలు ఖాదర్‌వలి, రాధ, మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, బుద్దుల వెంకటరెడ్డి, సర్పంచులు ప్రమీల, పుష్పలత, రుక్మిణి, లక్ష్మీదేవి, రా మక్క, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ, విమలమ్మ, రమాదేవి, ఎఫ్‌పిఓ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల అవసరాల మేరకు ఉపాధి పనులు



మాట్లాడుతున్న సర్పంచ్ హబీబ్‌బాషా

పీలేరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజల అవసరాల మేరకు పనులు కల్పిస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, ఏపీవో మహేష్ అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 6.11 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మండలంలో 10444 జాబ్‌కార్డులు ఉన్నాయని, అవసరం మేరకు ఇంకా జాబ్ కార్డులు పెంచుతామని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చేయాల్సిన పనులు గుర్తిస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో రెడ్డిప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, రమణ, ఆబిద్, మల్లికార్జునరెడ్డి, శ్రీనాథరెడ్డి, హబీబ్‌బాషా, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య హాకీ నూతన కార్యవర్గం

మదనపల్లె సిటీ: స్థానిక ఇండియన్ యూనియన్ క్లబ్‌లో సోమవారం అన్నమయ్య హాకీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియకు సీనియర్ న్యాయవాది జయనారాయణరెడ్డి, హాకీ ఏపీ అబ్జర్వర్ థామస్ పీటర్ పర్యవేక్షించారు. నూతన అధ్యక్షుడిగా పి.వి.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కామకోటి ప్రసాదరావు, జీపీ రాజు, కార్యదర్శిగా సాయిశేఖర్, జనరల్ సెక్రటరీగా శివప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా సి.జలజ, నౌషాద్, కోశాధికారిగా పాలగిరి ప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గసభ్యులుగా పవన్‌కుమార్, హితేష్ రావు, హరినాథ్‌బాబు, అడ్వైజర్లుగా మనోహర్, భద్రయ్య, ఎస్.శివశంకర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ పీడీలు శివశంకర్, భద్రయ్య, మనోహర్ పాల్గొన్నారు.

అలియాబేగంకు బెస్ట్ టీచర్ అవార్డు



తంబళ్లపల్లె: మండంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఆలియాబేగం కడప, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం వైఎస్సార్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఆలియాబేగంకు సమాచారం అందింది. గత పది సంవత్సరాలుగా ఇంగ్లీషు సబ్జెక్టులో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆమె చేసిన కృషిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు జెడ్పీ కార్యాలయం తెలిపింది. ఆలియాబేగంకు అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖాధికారులు త్యాగరాజు, నాగసుబ్బారాయుడు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది అభినందించారు.

వాటర్‌ప్లాంట్ యూనిట్ అందజేత

కలికిరి: మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ చక్కిరవాండ్లపల్లికి నూతన వాటర్ ప్లాంట్ యూనిట్‌ను పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అందజేశారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ యూనిట్ పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకుందని, తాగునీటికి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు సి.భోగేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చాడు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నూతన వాటర్ ప్లాంట్‌ను ఎంపీటీసీ భోగేష్‌కు అందించారు. ఈ మేరకు సోమవారం యూనిట్‌ను గ్రామానికి తరలించారు. తాగునీటి సదుపాయం ఏర్పాటు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



రెండోవార్డులో అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, కౌన్సిలర్ ఆర్.వి.శివారెడ్డి

మదనపల్లె : పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే నవాజ్ బాషా, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్ ఆజంలతో కలిసి కట్‌చేశారు. అనంతరం చంద్రా కాలనీ ఆటోస్టాండ్ వద్ద రెండోవార్డు కౌన్సిలర్ ఆర్.వి.శివారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్‌చేశారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. తర్వాత వెలుగు వృద్ధాశ్రమానికి చేరుకుని దివ్యాంగులు, వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. చౌడేశ్వరి కల్యాణమండపం రింగ్‌రోడ్డులో 1వవార్డు మేస్త్రీశ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, పేదలకు అన్నదానం చేశారు. అనంతరం నీరుగట్టువారిపల్లె మాయాబజార్ సర్కిల్‌లో తొగటవీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శీలంరమణమ్మ, శీలంరమేష్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి అందరికీ తినిపించారు. పేదలకు అన్నదానం చేశారు. మార్కెట్‌యార్డులో చైర్‌పర్సన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, రైతులు, హమాలీలకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి, వెలుగుచంద్ర, మదనపల్లె మండల జేసీఎస్ కన్వీనర్ కె.నాగరాజ్, మునిశేఖర్, బావాజీ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండురామాంజులు, ఇరిగేషన్, ఎంఎస్‌ఎంఈ రాష్ట్ర డైరెక్టర్‌లు దండాలరవిచంద్రారెడ్డి, ఆనందపార్థసారథి, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు గుండ్లూరుఫిర్, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, షరీఫ్, వరదారెడ్డిగారినారదరెడ్డి, సహదేవరెడ్డి, విజయభారతిసేతు, డాక్టర్.అబ్జుతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం: రామసముద్రం మండల నాయకులు ఎమ్మెల్యే నవాజ్‌బాషా పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి ఆటోలు నడపాలి



ఆటో స్టాండ్ ప్రారంభిస్తున్న ఎంవీఐ విజయలక్ష్మీ

పీలేరు రూరల్ : నిబంధనలకు లోబడి ఆటోలు నడపాలని ఎంవీఐ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం చిత్తూరు రోడ్డు మార్గంలోని లక్ష్మీనరసింహ ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆదేశించారు. రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ హబీబ్‌బాషా, మాజీ సర్పంచ్ హుమయూన్, మసూద్, నాగరాజనాయక్, బిస్మిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి, నాయకులు సుబ్బయ్య, వెంకటేష్, రాజేంద్ర, చిరంజీవి, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డెమ్మకొండ ఆలయానికి విరాళం



ఆలయ నిర్మాణాని విరాళం అందజేస్తున్న దాతలు

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలోని రెడ్డెమ్మకొండ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు రూ.25,116 విరాళంగా ఇచ్చారు. చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ తిమ్మయ్య సోమవారం కుటుంబసభ్యులతో కలసి ఆలయానికి చేరుకొని విరాళం మొత్తాన్ని ఆలయ ఈఓ మంజులకు అందజేశారు. ఈసందర్భంగా దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు.